నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శుక్రవారం 13 అక్టోబర్ 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు : 12

FRIDAY, OCTOBER 13, 2023 | | PAGES


## విపక్షం బేజారు

# బీఆర్ఎస్ జోరు

**ఎన్నికల కదన రంగంలోకి బీఆర్ఎస్ అభ్యర్థులు**



- ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిత్యం సమావేశాలు
- తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అస్త్రంగా ముందుకు
- ఇప్పటికే ఒక విడుత జనంలోకి వెళ్లిన గులాబీ నేతలు
- కుమ్ములాటలో కాంగ్రెస్.. పత్తాలేని బీజేపీ
- ఎన్నికల షెడ్యూల్ వచ్చినా ఆ పార్టీల్లో కానరాని హడావుడి

6లో..

ఉమ్మడి జిల్లాలో అసెంబ్లీ సాధారణ ఎన్నికల హడావుడి మొదలైంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల కదన రంగంలోకి దిగారు. అంతకుముందే ఒక విడుత జనంలోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా గులాబీ శ్రేణుల కార్యక్రమాలు కొనసాగుతుండగా విపక్ష పార్టీల్లో ఆ సందడి కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుతో కుమ్ములాటలు కొనసాగుతుండగా, బీజేపీలో అభ్యర్థుల కరువు కనిపిస్తున్నది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నది. బీఆర్ఎస్‌లో ఎన్నికల ప్రచారానికి కావాల్సిన ప్రచార రథాలు, పార్టీ జెండాలు సిద్ధం చేసి సభలు, సమావేశాలపై ప్రణాళిక రూపొందించారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సభలు కూడా ఇప్పటికే ఖరారయ్యాయి.

*– సూర్యాపేట, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)*



## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు

# ఆరోగ్య రక్ష

- పాలియేటివ్ కేర్ సెంటర్‌తో ఉపశమనం
- నల్లగొండ జనరల్ దవాఖానలో గతేడాది నుంచి సేవలు అందుబాటులోకి..
- క్యాన్సర్‌తోపాటు పలు రోగాలకు చికిత్స
- జిల్లాలో 1200 మంది వినియోగం
- మంచం దిగలేని వారికి ఇంటి వద్దే చికిత్స

- మధ్యపేజీల్లో..



నల్లగొండలోని పాలియేటివ్ కేర్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న రోగులు

దీర్ఘకాలిక రోగాలతో ఇబ్బంది పడుతున్న వారికి పాలియేటివ్ కేర్ సెంటర్ ఎంతో ఉపశమనం కలిగిస్తున్నది. నల్లగొండలోని జనరల్ దవాఖానలో గతేడాది ప్రారంభమైన సేవలు బాధితులకు స్వాంతన చేకూరుస్తున్నాయి. ప్రధానంగా క్యాన్సర్‌తోపాటు డయాబెటిస్, టీబీ రోగులకు ఈ కేంద్రంలో చికిత్స చేస్తున్నారు. బ్రెస్ట్ క్యాన్సర్, క్లోమ గ్రంధి క్యాన్సర్ ఉన్న వారు జీవితకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి ఉండగా తీవ్రమైన నొప్పి నుంచి వారికి పలు చికిత్సతో ఊరట కలిగిస్తున్నారు. ఈ కేంద్రం సేవలను నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1200 మంది వినియోగించుకుంటున్నారు. ఇందులో 960 మందికి పైగా క్యాన్సర్ బాధితులే ఉన్నారు. పాలియేటివ్ కేంద్రంలో ఒక డాక్టర్, ఫిజియోథెరపిస్ట్, నలుగురు స్టాఫ్ నర్సులు, ముగ్గురు ఆయాలు, వాహనంతోపాటు డ్రైవర్ అందుబాటులో ఉంటారు. మంచం నుంచి దిగలేని రోగులకు అలన కార్యక్రమం ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు.

*– నీలగిరి, అక్టోబర్ 12*



## దసరా సెలవులొచ్చేశాయ్..

బతుకమ్మ, దసరా పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. ఈ నెల 13 నుంచి 25 వరకు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు సంతోషంగా ఇంటిబాట పట్టారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సొంత గ్రామాలకు బయల్దేరారు. దాంతో బస్టాండ్లు కిటకిటలాడాయి.

*– భువనగిరి సిటీ, అక్టోబర్ 12*

8లో..



భువనగిరిలో ఇంటికి వెళ్తున్న విద్యార్థి

## సీఎం కేసీఆర్ పాలనలోనే

# నిరంతర అభివృద్ధి

- పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెస్ మాయమాటలను ప్రజలు నమ్మొద్దు

3లో..

- ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి
- వలిగొండ, భువనగిరి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- జాలు కాలువ, నెమలి కాలువ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరిక




భువనగిరిలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి